క్లుప్తంగా

రెండు గడ్డివాములు దగ్ధం

జమ్మలమడుగు రూరల్ : మండల పరిధిలోని దేవగుడి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండు గడ్డివాములు, 10 తాటిచెట్లు దగ్ధం అయ్యాయి. ఆదివారం రాత్రి షార్ట్ సర్క్యూట్‌తో జరిగి నిప్పురవ్వలు ఎగసిపడడంతో మంటలు వ్యాపించాయి. ఈ సంఘటనలో గడ్డివాములు, తాటిచెట్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. స్థానికులు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి మంటలను అదుపుచేశారు.

వైభవంగా బోనాల ఉత్సవం

వీరపునాయునిపల్లె : మండలంలోని కీర్తిపల్లెలో నల్లమ్మ తల్లికి సోమవారం బోనాల ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించారు. అమ్మవారిని ఆలయ ర్చకులు అత్యంత సుందరంగా అంకరించారు. భక్తులకు ఆలయ నిర్వాహకుడు విజయకుమార్ రెడ్డి అన్నదానం ఏర్పాటు చేశారు.

డప్పు కళాకారులకు ఆర్థికసాయం

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని చిన్నదండ్లూరు గ్రామానికి చెందిన డప్పు కళాకారులు సోమవారం సాయంత్రం యర్రగుంట్ల వైఎస్సార్ సీపీ పార్టీ కార్యాలయం వద్దకు వచ్చి తమ పరిస్థితిని ఎమ్మెల్యే ఎం. సుధీర్‌రెడ్డికి వివరించగా, వారికి ఆయన రూ.20 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం హర్షవర్ధన్‌రెడ్డి, చిన్న దండ్లూరు నాయకుడు రమణారెడ్డి, కలమల్ల నారపురెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

ఆర్వో ప్లాంట్ ప్రారంభం

చక్రాయపేట : మండలంలోని గడ్డంవారిపల్లె, బీసీ కాలనీల్లో పాడా నిధులతో నిర్మించిన ఆర్వో ప్లాంట్లను సోమవారం జడ్పీటీసీ శివప్రసాదరెడ్డి, ఎంపీపీ మాధవీ బాలకృష్ణ, సర్పంచ్ శోభా సురేష్‌రెడ్డితో కలసి ప్రారంభించారు. మండల సమన్వయకర్త ఓబుళరెడ్డి, ఎంపీటీసీ వర్ధనా కిరణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ బొట్టు మోహన్, పార్టీ నేతలు రంగారెడ్డి,రెడ్డి రాజారెడ్డి,వీరనాగిరెడ్డి, బాబురెడ్డి పాల్గొన్నారు.

నేడు రైతు విద్యుత్ సమస్యల పరిష్కార సదస్సు

కమలాపురం : స్థానిక ఆర్‌బీకేలో మండలంలోని రైతన్నల విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం ఉదయం 10 గంటలకు స్థానిక సబ్ స్టేషన్‌లో సదస్సు నిర్వహిస్తున్నట్లు హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్ రెడ్డి తెలిపారు. విద్యుత్ శాఖ ఎస్ఈ రమణ పాల్గొంటారని, విద్యుత్ సమస్యలున్న రైతన్నలు హాజరై తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చని చెప్పారు.

ఆర్టీపీపీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

ఎర్రగుంట్ల : రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టులో పనిచేస్తున్న విద్యుత్ ఉద్యోగుల కార్మికుల సమస్యలను పరిష్కరించాలని జేఏసీ నాయకులు కోరారు. సోమవారం వారు ఆర్టీపీపీ ప్రధాన గేటు వద్ద తమ సమస్యలపై కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతు విద్యుత్ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఏపీజెన్‌కో యాజమాన్యం కాలయాపన చేస్తోందన్నారు.

ముంపు నిర్వాసితులు స్థానిక ఆధారాలు ఇవ్వండి

కొండాపురం : గండికోట జలాశయం కింద ముంపునకు గురైన కొండాపురం సప్లిమెంటరీ జాబితా నిర్వాసితులు స్థానిక ఆధారాలు ఇవ్వాలని తహసీల్దార్ శోభన్‌బాబు కోరారు. జాబితాలో ఉన్న వారికి ప్రభుత్వం ప్రకటించిన పునరావాస ప్యాకేజీ పరిహార మంజూరు విషయంపై స్థానిక నివాస ధృవీకరణ ఆధారం కోసం ఆధార్ కార్డు, బ్యాంక్ అ కౌంట్ జిరాక్స్ అందజేయాలన్నారు. 2007- 2010 మధ్యకాలంలో ఉన్న నివాస ధృవీకరణ పత్రాలు ఓటర్, రేషన్, టెన్త్ మార్కులిస్టు, బర్త్ సర్టిఫికెట్లను అందజేయాలని సూచించారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయండి

వేంపల్లె : ఏపీలో బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి బీజేవైఎం రాష్ట్ర సభ్యులు హరిప్రసాద్, సునీల్, పవన్‌లకు సూచించారు. సోమవారం విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో భారతీయ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి ఆధ్వర్యంలో వేంపల్లెకు చెందిన నేతలు పురందేశ్వరిని మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువా కప్పి సత్కరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వారికి పురందేశ్వరి సూచించారు.

నేడు జగనన్న సురక్ష కార్యక్రమం

కమలాపురం/ వీరపనాయునిపల్లె/ వల్లూరు/ పెండ్లిమర్రి/ చెన్నూరు : కమలాపురం మండలం చిన్న చెప్పలి సచివాలయంలో మంగళవారం మధ్యాహ్నం జరిగే జగనన్న సురక్ష కార్యక్రమానికి ఎమ్మెల్యే రవీంద్రనాథరెడ్డి హాజరుకానున్నారని ఎంపీడీఓ చలపతి సోమవారం తెలిపారు. అలాగే వీరపనాయునిపల్లె మండలం ఎస్.పాలగిరి, తలపనూరులో, వల్లూరు మండలం తోల్లగంగనపల్లెలో, పెండ్లిమర్రి మండలంలో, చెన్నూరు సరస్వతి నగర్‌లోని స్త్రీ శక్తి భవన్‌లో జరిగే జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొననున్నారు.

సేవకు సలాం



ప్రజాసేవలో మేము సైతం..



రోడ్డుపై గుంతలను పూడుస్తున్న వలంటీర్లు ఖలీల్‌బాషా, షంషీర్‌బాషా

యర్రగుంట్ల పట్టణంలోని 8వ వార్డు సచివాలయంలో వలంటీర్లుగా పనిచేస్తున్న ఖలీల్‌బాషా, షంషీర్‌బాషా తమకు కేటాయించిన 50 ఇళ్లలో ప్రభుత్వ పరమైన సేవలు అందించడమేకాక ప్రజా సేవ చేయడంలోనూ ముందుంటున్నారు. ముద్దనూరు రోడ్డులో గతంలో సుంకులమ్మ దేవాలయం సమీపంలో రోడ్డుపై గుంతలు ఉండేవి. దీని వల్ల వాహనదారులు ప్రమాదాల బారినపడుతుండేవారు. ఆ వలంటీర్లు స్వయంగా మట్టి, రాళ్లు పోసి గుంతలు లేకుండా పూడ్చివేశారు.

– ఎర్రగుంట్ల

సేవా కార్యక్రమాల్లో ముందుండడం అభినందనీయం



వలంటీర్లు ఖలీల్‌బాషా, షంషీర్‌బాషా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఇంటికీ చేర్పుతున్నారు. వారు తమకు అప్పగిచ్చిన పనులే కాకుండా ఇతర సేవలు కూడా చేస్తున్నారు.ముద్దనూరు రోడ్డులో సుంకులమ్మ ఆలయం వద్ద పాడైపోయిన రోడ్డును బాగు చేసి అందరి మన్ననలు అందుకున్నారు.

– దివాకర్‌రెడ్డి, ఎర్రగుంట్ల, న్యూకాలనీ

గర్భంతో ఉన్నా ప్రజా సేవలో..

వీరపునాయునిపల్లె మండలం ఎస్. పాలగిరి గ్రామంలో సాయి కుమారి నాలుగేళ్ల నుంచి వలంటీరుగా విధులు నిర్వహిస్తోంది. ఈమె పరిధిలో ఉన్న 50 ఇళ్లలో అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అందేలా చేస్తోంది. ప్రస్తుతం ఈమె గర్భిణి. అయినా జగనన్న సురక్ష పథకం ద్వారా అందిస్తున్న 11రకాల సర్టిఫికెట్లు అందించేందుకు సర్వే చేపట్టి వారికి అవసరమైన ధృవీకరణ పత్రాలను అందించింది.

– వీరపునాయునిపల్లె



లబ్ధిదారులకు ధృవపత్రాలను అందిస్తున్న వలంటీరు సాయికుమారి

ఓపికతో సేవలందిస్తోంది



నాకు 75 సంవత్సరాలు, నేను వయోభారంతో నడవలేక మంచానికే పరిమితమయ్యాను. నాకు వృద్ధాప్య పింఛను వస్తోంది. ప్రతి నెలా నిద్ర లేవకముందే తలుపుతట్టి వలంటీరు సాయి కుమారి పింఛను అందిస్తోంది. ప్రస్తుతం ఆమె గర్భిణి అయినా సరే విధులకు దూరంగా ఉండకుండా తన పనిని తాను చేస్తూ అందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తోంది. కరోనా సమయంలో కూడా ఉత్తమ సేవలు అందించింది.

– నారక్క, ఎస్.పాలగిరి గ్రామం, వీరపనాయునిపల్లె మండలం

కోవిడ్ సమయంలో నేనున్నానంటూ..



ఆటోలో నిత్యావసరాలను అందిస్తున్న వలంటీరు షేక్ బాషా

ఈ చిత్రంలో నిత్యావసరాలు అందిస్తున్న యువకుడు వేంపల్లె పట్టణం గౌరీనగర్ వీధి వలంటీరు షేక్ బాషా. ఇతడు కరోనా గడ్డు కాలంలో చేసిన సేవలను ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారు. కరోనా సమయంలో క్వారంటైన్‌లో ఉన్న కరోనా బాధితులకు నిత్యం అందుబాటులో ఉంటూ మనో ధైర్యాన్ని నింపాడు. బయటకు రాలేని పరిస్థితుల్లోనూ షేక్ బాషా స్వయంగా ఆటోలో నిత్యావసర సరుకులు అందజేసి ఆదుకున్నాడు. దాతలు, సన్నిహితుల సహకారంతో తన 50ఇళ్లకే కాకుండా మరో 50ఇళ్లకు నిత్యావసరాలు అందించి అండగా నిలిచాడు. బాధితులకు మందులు కూడా అందించాడు.

– వేంపల్లె

వలంటీరుఅండగా నిలిచారు



కరోనా సమయంలో వలంటీరు షేక్ బాషా అందించిన సేవలకు వెలకట్టలేం. ప్రాణాలకు తెగించి అతడు చేసిన సాయాన్ని ఎవరూ మరిచిపోరు. కుటుంబ సభ్యుడిగా సేవలందిస్తూ నిత్యావసర సరుకులు అందించి ఆదుకున్నాడు. అవసరమైనవారికి మందులు తెచ్చి ఇచ్చేవాడు. షేక్ బాషా చేసిన సేవలు మరిచిపోలేం.

– సాతర్ల లక్ష్మీదేవి(గౌరి నగర్ వీధి), వేంపల్లె

ప్రాణాలకు తెగించి అండగా..



కరోనా సమయంలో ప్రజలకు జాగ్రత్తలు చెబుతున్న వలంటీరు రవికుమార్

వేంపల్లె గ్రామం వడ్డెర వీధికి చెందిన వలంటీరు రవికుమార్ కరోనా సమయంలో ప్రజలకు విలువైన సేవలు అందించాడు. ఆశా వర్కర్లు, వైద్య సిబ్బందితో కలసి ఇంటింటికీ వెళ్లి ప్రజలకు, కరోనా వ్యాధిగ్రస్తులకు మాస్కులు, మందులు అందించాడు. ఇంటింటికీ వెళ్లి దాతలు అందించిన నిత్యావసరాలు చేర్చి శభాష్ అనిపించుకున్నాడు. కోవిడ్ సోకిన వారికి ధైర్యం చెబుతూ అండగా నిలిచాడు.

– వేంపల్లె

వలంటీరు లేకుంటే బతికి ఉండేదాన్ని కాదు



మాది చాలా పేద కుటుంబం. నేను రోజూ పనికి వెళ్తేనే పూట గడుస్తుంది. కరోనా సమయంలో నాకు వైరస్ సోకింది. అందరూ దూరంగా ఉన్న సమయంలో వలంటీరు రవికుమార్ నేనున్నా అంటూ ముందుకు వచ్చాడు. నాకు నిత్యావసర సరుకులు, మందులు ఇచ్చాడు. ఆ సమయంలో వలంటీర్ రవికుమార్ సాయం చేయకపోయింటే ఇప్పుడు నేను బతికి ఉండేదాన్ని కాదు. అతడు చేసిన సాయాన్ని ఎప్పటికీ మరువను.

– దేరంగుల అంజనమ్మ(వడ్డెర వీధి), వేంపల్లె

‘గడప గడప’నా అపూర్వ ఆదరణ

వల్లూరు : వల్లూరు మండలం పైడికాలువ గ్రామ పంచాయతీ పరిధిలోని పైడికాలువ, బీసీ కాలనీల్లో సోమవారం జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించింది. ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ రెడ్డికు స్థానిక నేతలు, ప్రజల ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. సాయంత్రం నుంచి ఎడ తెరిపి లేకుండా చిరు జల్లులు పడుతున్నా లెక్క చేయకుండా ఎమ్మెల్యే కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. సమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి, వైఎస్సార్‌సీపీ నేతలు ఓవీ సుబ్బారెడ్డి, మాజీ సర్పంచ్ గంగిరెడ్డి, సర్పంచ్ చెన్నమ్మ, నారాయణరెడ్డి, రామ సుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, ఆర్‌వీ రాఘవరెడ్డి, పుత్తా ప్రతాప్ రెడ్డి, ఎంపీడీవో జుబేద, తహసీల్దార్ శంకర్ రావు, ఈవో పీఆర్‌డీ ప్రసాద్, ఎంఈవో లిల్లెమ్మ, ఏవో సాయి జ్యోతి, ఏపీఎం శైలజ, ఏపీవో పార్థ సారథి, ఏఈలు పవన్, ముజీబ్, డానియల్ జోసెఫ్, పాల్గొన్నారు.



ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ రెడ్డి

లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం

తొండూరు : లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని డిప్యూటీ డెమో అధికారిణి రమణమ్మ పేర్కొన్నారు. సంతకొవ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి అగడూరు గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గర్భస్థ పూర్వ, పిండ నిర్ధారణ వ్యతిరేక చట్టం గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ డెమో అధికారిణి రమణమ్మ హాజరై మాట్లాడుతూ ఆస్పత్రులు, డయాగ్నోస్టిక్ సెంటర్లు, స్కాన్ సెంటర్లు, ల్యాబ్‌లు చట్ట ప్రకారం స్కాన్ చేయాలని.. ఆడ, మగ లింగ నిర్ధారణ గురించి చెప్పాలని అడగవద్దన్నారు. అలా అడిగి వివరాలు పొందితే ఆస్పత్రి యాజమాన్యం, చెప్పించుకున్న వారి మీద చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజా, రామ్మోహన్, ఆంజనేయులు, ఏఎన్ఎం లక్ష్మీదేవి, ఆశా కార్యకర్త పాల్గొన్నారు.



లింగ నిర్ధారణ గురించి అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ డెమో అధికారిణి రమణమ్మ

అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లో తనిఖీలు

కమలాపురం : రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గకేంద్రంలో సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్స్ నాణ్యతకు మారుపేరుగా నిలిచాయని హార్టికల్చర్ స్టేట్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం కమలాపురంలోని అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విత్తనాలు, ఎరువుల నాణ్యతా ప్రమాణాలు పరీక్ష చేసే విధానం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ నరసింహారెడ్డి, ల్యాబ్ అధికారి సంతోషిని, జూనియర్ అనాలసిస్ట్ భారతి, కాంతమ్మ, ఎంపీఈఓ దస్తగిరి, మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విత్తనాల నాణ్యత ప్రమాణాలను పరిశీలిస్తున్న సంబటూరు ప్రసాద్‌రెడ్డి

ప్రజా సమస్యలను సకాలంలో పరిష్కరించండి

చెన్నూరు : స్పందన కార్యక్రమం ద్వారా అందే సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల స్పెషల్ ఆఫీసర్ సీహెచ్ వెంకటసుబ్బయ్య, తహసీల్దార్ పఠాన్ అలీఖాన్ అధికారులకు సూచించారు. సోమవారం వారు చెన్నూరు గ్రామ సచివాలయం -3లో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్, తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామస్థాయి సమస్యలు జిల్లా స్థాయి వరకు వెళ్లకుండా ఇక్కడే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు, ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో గంగనపల్లి సురేష్ బాబు, కార్యదర్శి రామ సుబ్బారెడ్డి, ఏపీఎం గంగాధర్, మండల వ్యవసాయ అధికారి శ్రీదేవి, ఉపాధి హామీ సుధారాణి, పాల్గొన్నారు.



స్పందన కార్యక్రమంలో మాట్లాడుతున్న అధికారులు

చిన్న పిల్లలకు కచ్చితంగా టీకాలు వేయించాలి

జమ్మలమడుగు : ఆశ వర్కర్లకు, ఏఎన్ఎంలు తమకు కేటాయించిన పరిధిలో గర్భిణులను గుర్తించడంతోపాటు వారికి సూచనలుఇచ్చి చిన్న పిల్లలకు వేయించాల్సిన టీకాలు తప్పకుండా వేయించేలా అవగాహన కల్పించాలని డీఎంహెచ్ఓ శశిభూషణ్ కుమార్ సూచించారు. సోమవారం కన్నెలూరు అర్బన్ సెంటర్‌లో వైద్యులు, ఆశ వర్కర్లు,ఏఎన్ఎంలతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో ఆశ వర్కర్లు బాలింతలు తీసుకోవసిన జాగ్రత్తలతోపాటు చిన్న పిల్లలకు టీకాలు వేయించడం వల్ల కలిగి ప్రయోజనాలను వివరించాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ శివప్రసాద్ రెడ్డి, డాక్టర్ తాహీర్ సీఓ శ్రీనివాసులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ

అందరికీ సంక్షేమం.. అదే ప్రభుత్వ లక్ష్యం

జమ్మలమడుగు : అందరికీ సంక్షేమ ఫలాల అందజేతే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని కోట వీధిలోని 15,16వ వార్డుల సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ పోరెడ్డి రామలక్షుమ్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకులు అలివికాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని, అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయలేకపోయారన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తూ పాలనను ప్రజల చెంతకే చేర్చారన్నారు. తాను నియోజకవర్గంలోని 115 పంచాయతీల్లో మొత్తం 95శాతం ఇళ్లకు వెళ్లి ప్రజలను రెండు సార్లు వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపినట్లు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ సింగరయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు కిరణ్, బ్రహ్మానందరెడ్డి, వేణు మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రామిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 14,15,16వ వార్డుల ప్రజల తాగు నీటి అవసరాల కోసం పెన్నానదిలో కొత్తగా ఏర్పాటు చేసిన బోరును ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రారంభించారు.

సమస్యల పరిష్కార వేదిక జగనన్న సురక్ష

ఎర్రగుంట్ల : జగనన్న సురక్ష కార్యక్రమం ప్రజా సమస్యలకు పరిష్కార వేదిక అని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టరు ఎం. సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఎర్రగుంట్ల పట్టణంలోని 16,17 వార్డు పరిధిల్లోని 8వ వార్డు సచివాలయ పరిధిలో మున్సిపల్ చైర్మన్ ఎం. హర్షవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన 17 వార్డు కౌన్సిలర్ ఎరికలరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చంద్రబాబు పొదుపు సంఘాల వడ్డీ మాఫీ అని చెప్పి మోసం చేశారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పొదుపు సంఘాల వడ్డీ డబ్బును నాల్గు విడతలుగా మహిళల ఖాతాల్లో జమ చేశారన్నారు. ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అయన వాటికి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ దివాకర్‌రెడ్డి, పార్టీ నాయకులు రమణారెడ్డి, యర్రంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, రాజారెడ్డి, కేవీ సుబ్బారెడ్డి, వెంకటశివారెడ్డి, నాగేంద్రరెడ్డి అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీకి హామీ

కార్యక్రమానికి హాజరైన ఇద్దరు దివ్యాంగులు తమకు ట్రైసైకిళ్లు ఇప్పించాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ఇద్దరికి తన సొంత ఖర్చులతో ట్రైసైక్కిల్‌ను ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండల పరిధిలోని లోమడ గ్రామ సచివాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు పవన్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 56 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ నాగలింగాచారి, ఎంపీటీసీ రాజాబాబు, ఎంపీడీఓ కృష్ణమూర్తి, డీటీ వెంకటరెడ్డి, పీఆర్ ఏఈ ఉదయ్‌కుమార్‌రెడ్డి, పంచాయతీ కార్యదిర్శ విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : స్థానిక మూడవ సచివాలయంలో సోమవారం ఎంపీటీసీ పద్మా జయలక్ష్మీదేవి ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. లబ్ధిదారులకు జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రి, సర్పంచ్ శ్రీనివాసులు ధృవీకరణ పత్రాలను అందించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ శివలక్ష్మి, పీఆర్ ఈఓ సుబ్బారెడ్డి, ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్‌రెడ్డి, హబీబుల్లా, వార్డు సభ్యులు బికారి, వెంకటేష్, బండల షుకూర్, సచివాలయ కన్వీనర్లు బాబా ఫక్రుద్దీన్, మేడా సురేష్, పాల్గొన్నారు.

పెద్దముడియంలో..

పెద్దముడియం : పాలూరు గ్రామంలో సోమవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ కె.కె.సుధ 206 మందికి సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చవ్వా క్రిష్టారెడ్డి, గ్యాస్ శివారెడ్డి, ప్రసాద్ రెడ్డి, గోపాల్ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు.



జమ్మలమడుగు : లబ్ధిదారులకు ధృవపత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



వేంపల్లెలో..



పెద్దముడియంలో..

మున్సిపల్ భవనాన్ని వేగంగా సిద్ధం చేయండి

ఎర్రగుంట్ల : యర్రగుంట్ల మున్సిపల్ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ భవనం, పబ్లిక్ హెల్త్ కేంద్రాలను, దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలను నెలాఖరులోగా సిద్ధం చేయాలని ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం మున్సిపల్ చైర్మన్ ఎం హర్షవర్ధన్‌రెడ్డితో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రారంభోత్సవాలన్నీ ఈ నెల 25వ తేదీ తర్వాత ఏ రోజైన ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పి. జగన్నాథ్, సీఐ ఈశ్వరయ్య, ఎస్ఐ క్రిష్ణంరాజు నాయక్, ఏఈ సురేష్, కో–ఆప్షన్ డి సూర్యనారాయణ రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, పార్టీ నాయకులు రాజారెడ్డి, వెంకట శివారెడ్డి, నాగేంద్రారెడ్డి, కాంట్రాక్టర్ రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

మున్సిపాలిటీకి అవార్డు వచ్చేందుకు ప్రజలు సహకరించాలి

పులివెందుల టౌన్ : పులివెందుల మున్సిపాలిటీకి అవార్డు వచ్చేందుకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి కోరారు. సోమవారం పట్టణంలోని నగరిగుట్ట వార్డు సచివాలయంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హఫీజ్ హాజరై మాట్లాడుతూ గత ఏడాది పారిశుధ్య నిర్వహణలో రాష్ట్రపతి చేతులమీదుగా అవార్డు తీసుకున్నామని, ఈ ఏడాది కూడా పులివెందుల మున్సిపాలిటీకి అవార్డు వచ్చేందుకు ప్రజలు సహకరించాలన్నారు. సదాశివారెడ్డి ఆసుపత్రి వద్ద ఉన్న పెద్ద కాలువలో బాత్రూం పైపులు వదిలిన ఇంటి యజమానులు వెంటనే వాటిని తొలగించి వారి ఇంటి ముందర ఉన్న యూజీడీ చాంబర్లకు కనెక్షన్లు ఇచ్చుకోవాలన్నారు. అనంతరం 1125 సర్టిఫికెట్లను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గుల్జార్, రజియా, మల్లికార్జున, కో ఆప్షన్ చంద్రమౌళి,గృహ సారథుల ఇన్‌చార్జి చంద్రమౌళి, డీటీ వీరశేఖర్, పాల్గొన్నారు.



లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి

వైభవంగా చౌడేశ్వరీదేవి జయంతి వేడుకలు

చెన్నూరు / పెండ్లిమర్రి/ వల్లూరు/ వేంపల్లె/ ముద్దనూరు/ జమ్మలమడుగు/ సింహాద్రిపురం : చౌడేశ్వరీదేవి అమ్మవారి జయంతి మహోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. చెన్నూరు చౌడమ్మ వీధిలోని శ్రీ రామలింగఅమ్మవారిని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి దర్శించుకున్నారు, పెండ్లిమర్రి మండలంలోని ఎగువపల్లెలో వెలసిన చౌడేశ్వరి ఆలయంలో, వల్లూరు మండలంలోని వెంకటాపురం వీవర్స్ కాలనీ, దుగ్గాయపల్లె గ్రామాల్లో ఉన్న చౌడేశ్వరీ దేవి ఆలయాల్లో, వేంపల్లె ఫిరమిడ్ నగర్ వీధిలోని చౌడేశ్వరీదేవి ఆలయంలో అమ్మవారి జయంతి వైభవంగా నిర్వహించారు. ముద్దనూరు మండలంలోని ఉప్పలూరు, యామవరం గ్రామాల్లో చౌడేశ్వరీ దేవి ఆలయాల్లో అమ్మవారికి బోనాలు సమర్పించారు. సాయంత్రం జ్యోతుల ఉత్సవం, గ్రామోత్సవం నిర్వహించారు. జమ్మలమడుగు పట్టణంలో తొగటవీర క్షత్రియుల మహిళలు తలపై కలశాలను పెట్టుకుని వెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి అమ్మవారికి పూజలు చేశారు. సింహాద్రిపురం పాతూరు చౌడేశ్వరీదేవి ఆలయంలో నిర్వహించిన వేడుకలకు భక్తులు భారీగా తరలి వచ్చారు.



జమ్మలమడుగులో తలపై కలశాలతో మహిళలు